# సులవాయి విద్యార్థి బస్సు సమయానికి నడపాలి



హొళగుంద ఎల్లో సింగం న్యూస్

మండల పరిధిలోని సులవాయి గ్రాము సమయానికి బస్ నడపాలని మాజీ విద్యార్థి సంఘం నాయకులు నాగరాజు గ్రామస్తుడు శివ విద్యార్థులు ఆర్టీసీ కార్యాలయంలో అస్టెంట్ మేనేజర్ మల్లికార్జున వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ సులవాయి పెద్దహ్యేట మూగమనగుంది సమతగేరి దాదాపు 100 మంది విద్య కోసం హొళగుందకు వస్తున్నటువంటి బస్సులను పాఠశాల కళాశాల సమయానికి అనుకూలంగా నడపాలని విద్యార్థులు కోరారు. తాము ప్రతిరోజు పాఠశాల కళాశాలకు వస్తున్నప్పటికీ బస్సుల ఆలస్యంతో తమకు ఆబ్సెంట్ పడుతుందని ఇదేవిధంగా ఆబ్సెంట్ పడితే హాజరు తక్కువ ఉందని హాల్ టికెట్లు ఇవ్వక పరీక్షలకు కూడా కూర్చోబెట్టరని విద్యార్థులు తెలిపారు.సాయంత్ర సమయంలో కూడా ఇంటికి వెళ్లేసరికి రాత్రి 7 గంటలు అవుతున్నాయని విద్యార్థులు తెలియజేసారు తమకు పాఠశాల కళాశాల సమయానికి అనుకూలంగా బస్సులు, హొళగుంద కు సర్వీస్ లు నడపాలని కోరారు. ఇంతకుముందే అడిగినప్పటికీ అధికారుల నుండి స్పందన లేదని ఇదే జరిగితే పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుళువాయి సమ్మతగేరి ముగుమానేగుంది విద్యార్థులు గ్రామ ప్రజలు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అధిక వర్షాల తో రైతన్నలు అప్రమత్తంగా ఉండాలి

హొళగుంద ఎల్లో సింగం న్యూస్

రాబోయే నాలుగు రోజులు రైతన్నలు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదల్ అన్నారు ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ అధిక వర్షాలు ఉన్న నేపథ్యంలో హొళగుంద మండలంలోని వరి, పూర్తి పత్తి మరియు ఇతర పంటలు పండించే రైతులు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాలని సుచించారుపొలంలో మురుగు కాలువలు ఏర్పాటు చేసి, నీటిని వెంటనే తీసివేయాలన్నారునీటిని తొలగించిన తర్వాత గింజ రంగు మారకుండా, పొడ తెగులు, మునిపండు తెగులు రాకుండా నివారించడానికి ఎకరానికి ప్రాఫికొనజోల్ 25 ఈ సి - 200 మెలి లేదా వెంక్సాకొనజోల్ 5 %ంజూ- 400 ఎ%) పిచికారీ చేసుకోవాలని సూచించారు పొలంలో మురుగు కాలువలు ఏర్పాటు చేసి, అగిన నీటిని వేంటనే తీసివేయాలన్నారుతుఫాను ఉన్న ఈ నాలుగు రోజులు పత్తి తీయడం చేయరాదు. ఒకవేళ చేసిన తేడి పత్తిని బాగా ఆరబెట్టిన తర్వాతనే మార్కెట్ కు తరలిస్తే మంచి గిట్టుబాటు ధర రైతుకు అందుతుందన్నారుపత్తి తీయడం కూడా ఉదయం 10 గంటల తర్వాత లేదు బాగా ఎండ కాసిన టైంలోనే పత్తిని విడిపించుకోవాలన్నారుఆకు పచ్చ, కాయకుళ్ళు తెగులు నివారణకు మాంకోజెబ్ 3 గ్రా. లీటరు నీటికి, కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రా. లేటరు నీటికి కలిపి మార్చి, మార్చి పిచికారి చేయలని ఆకు పచ్చ తెగులు మాత్రమే గమనిస్తే (ప్రాపికొనజోల్ 1 మి.లీ. లేటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారుపుంత, కాయలు రాలితే నాఫ్తాలిన్ అసిటిక్ యసిడ్ (ప్లానోఫిక్స్) 0.25 %ఎశ్రీ% లేటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని రైతన్నలకు సూచించారు

# టీటీడీపై అనవసర వ్యాఖ్యలు.. భక్తుల మనోభావాలను దెబ్బతీశాయి

## - డాక్టర్ కొడురు బాల సుబ్రహ్మణ్యం



తిరుపతి (ఎల్లో సింగం): తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) నిర్ణయాలపై ఇటీవల కొన్ని రాజకీయ నాయకులు చేసిన అనవసర వ్యాఖ్యలు భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కొడురు బాల సుబ్రహ్మణ్యం మండిపడ్డారు. వైకుంఠ ఏకాదశి నిర్వహణ పద్ధతి, రోజుల సంఖ్యపై ఇంకా టీటీడీ అధికారిక నిర్ణయం వెలువడకముందే రాజకీయ నాయకుడు భూమన కరుణాకర రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా బాలా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, వైకుంఠ ఏకాదశి ఎన్ని రోజులు జరపాలో, ఏ విధంగా నిర్వహించాలో నిర్ణయించే హక్కు, బాధ్యత పూర్తిగా తిరుమల తిరుపతి దేవస్థానాలదేనని స్పష్టం చేశారు. టీటీడీ అనేది భగవంతుడి సేవా సంస్థ. ఆ సంస్థలో అనుభవజ్ఞులైన అధికారులు, అర్చకులు, ఆధ్యాత్మిక సలహాదారులు ఉన్నారు. వారు ప్రతి ఆచారాన్ని, ఉత్సవాన్ని శాస్త్రప్రకారం, సాంప్రదాయప్రకారం నిర్వహిస్తున్నారని చెప్పారు. ఇలాంటి పవిత్ర సంస్థపై రాజకీయ ప్రయోజనాల కోసం అనవసర వ్యాఖ్యలు చేయడం భక్తుల హృదయాలను కలచివేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడాలని, టీటీడీ తన దైవ కర్తవ్యాన్ని శాంతిగా కొనసాగించనివ్వాలని విజ్ఞప్తి చేశారు. భక్తి, సేవ, ధర్మం కోసం టీటీడీ ఎప్పటికీ నిలబడి ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. "భక్తుల విశ్వాసం ఎల్లప్పుడూ పరమమైనది. టీటీడీ అంటే భగవంతుని సేవా సంస్థ, దాన్ని రాజకీయ వేదికగా మార్చే ప్రయత్నాలు అరికట్టాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

టీటీడీ నిర్ణయాలు ఆధ్యాత్మికత, భక్తి, శాస్త్ర మార్గదర్శకత్వం ఆధారంగా ఉంటాయని, రాజకీయ రంగు పులిమే ప్రయత్నాలు అసలు అవసరం లేదని అన్నారు. వైకుంఠ ఏకాదశి వంటి పవిత్ర ఉత్సవాలపై వివాదం సృష్టించడం దేవుడిపై విశ్వాసం ఉంచిన కోట్లాది మంది భక్తులను బాధపెట్టే చర్య అని ఆయన హెచ్చరించారు. టీటీడీకి ఎవరి సూచన అవసరం లేదని, భగవంతుడి కృప, శాస్త్ర మార్గదర్శకత్వం చాలు అని స్పష్టం చేశారు.

ప్రస్తుత టీటీడీ చైర్మన్, బోర్డు సభ్యులు భక్తుల సేవలో, యాత్రికుల సౌకర్యాల పెంపులో కృషి చేస్తున్నారని డాక్టర్ కొడురు అభినందించారు. అలాంటి సమయంలో అనవసర రాజకీయ దూకుడు వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. టీటీడీ అనే పవిత్ర సంస్థ రాజకీయ వేదిక కాదని, అది భక్తి, సేవ, ధర్మానికి ప్రతీక అని గుర్తు చేశారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండండి

## ప్రజలకు అందుబాటులో సచివాలయం సిబ్బంది



సీతంపేట అక్టోబర్ 27(ఎల్లోసింగం)

సీతంపేట మండలం నాయకమ్మగూడ పంచాయతీ పరిధిలో గ్రామాల్లో మొంథా తుఫాను నేపథ్యంలో సబ్ కలెక్టర్ ఆదేశాలు మేరకు చిన్న పోల్ల గ్రామంలో సోమవారం సచివాలయంలో సిబ్బంది సెక్రటరీ మరియు వీఆర్వో సుబ్బారావు గ్రామస్తులుకు తుఫాన్ హెచ్చరికలు దండోరా చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాన్ కారణంగా గ్రామ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని బయటికి రాకుండా సురక్షిత ఇళ్లులోనే ఉండాలని ముఖ్యంగా పాడుపడ్డ ఇంట్లో కానిగుడిసెలు రేకు షెడ్లు పాడైపోయిన ఇంట్లో ఉండకుండా జాగ్రత్త పడాలని పిలుపునిచ్చారు. చెట్లు క్రింద. వర్షంలో తడవకుండా పిల్లలనుతల్లిదండ్రులు జాగ్రత్తచేయాలి. ప్రతిఒక్కరూఇంట్లోఉండాలనిఎటువంటి ఇబ్బందులు ఎదురైనా సచివాలయం సిబ్బంది లేదా గ్రామనాయకులు అందుబాటులో ఉంటామని మాకు వెంటనే ప్రజలుఅప్రమత్తమై సమాచారం అందించాలని సెక్రటరీ తెలియజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బిడ్డిక అప్పారావు సచివాలయం సిబ్బందితోపాటు సి హెచ్ సబ్ సెంటర్ సిబ్బంది ఏఎన్ఎం కమల హెల్త్ అసిస్టెంట్ కె రాంప్రసాద్ స్థానిక నాయకులు యం ప్రకాశం గ్రామస్తులు పాల్గొన్నారు.

# హలో మాదిగ - చలో హైదరాబాద్

## కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



హొళగుంద ఎల్లో సింగం న్యూస్

హొళగుంద మండలం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నవంబర్ ఒకటో తేదీన జరగబోయే దళితుల ఆత్మగౌరవ మహాప్రదర్శన కార్యక్రమానికి భారీ ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూసుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గావాయి పై దాడి చేసిన న్యాయవాదిపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని దాడికి నిరసిస్తూ చలో హైదరాబాద్ను మందకృష్ణ మాదిగ పిలుపునివ్వడం జరిగింద అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు భారత్ ను పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కెంచప్ప, మండల అధ్యక్షులు దేవప్ప, ఆలూరు నియోజకవర్గం కో ఇన్చార్జి మల్లికార్జున, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పక్కిరప్ప, మండల కమిటీ సభ్యులు వెంకటేష్, బసప్ప, శేషగిరి, ఈరన్న, దేవేంద్ర, నగేష్ మంగన్న, మల్లి, కల్లప్ప మూర్తుంజయ, మల్లేష్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

# ములకలపల్లి తహసీల్దార్ కార్యాలయం లో ఏసీబీ కి చిక్కిన గ్రామ.పరిపాలనధికారి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం :ఏసీబి డి ఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యం లో ములకలపల్లి లో గ్రామ పరిపాలనధికారి రెడ్ హ్యాండెడ్ గ పట్టివేత.

**గ్రామ పరిపాలనాదికారి**

బానోత్ శ్రీనివాస్ నాయక్ పూసుగూడెం వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ కు సంబంబదించి 60 వేలు లంచం డిమాండ్.

40 తీసుకున్నాడు. మిగతా బాలన్స్ 15 వేలు లంచం తీసుకుంటు ములకలపల్లి తహసీల్దార్ కార్యాలయం లో ఏసీబీ కి రెడ్ హ్యాండెడ్గా దొరికాడు.

# ఏరియా ఆస్పత్రికి రోగుల తాకిడి



సీతంపేట అక్టోబర్ 27(ఎల్లోసింగం)

ఇటీవల కురిసిన వర్షాలకు సీజనల్ వ్యాధులతో సోమవారం స్థానికఏరియా ఆసుపత్రి రోగులతో కిటకిటలాడింది . ఇప్పటికే అన్ని వార్డులురోగులతో నిండి ఉన్నాయి. ఆసుపత్రి సూపరింటెండెంట్ బి. శ్రీనివాసరావువిద్యార్థులకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశారు. దీంతో పాటు ప్రత్యేకంగా టెస్టులు,మూడు పూటలా రౌండ్స్, ఎప్పటికప్పుడు పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల పైప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామన్నారు. అలాగే తుఫాన్లో భాగంగా ఇప్పటికేరోగులకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా జనరేట్ తో పాటు చీకటి లేకుండామూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి సూచించారు.

# సూళ్లూరుపేట కాలంగి నది వద్ద పర్యవేక్షణ

## ప్రజల భద్రతకే ప్రథమ ప్రాధాన్యం

### తహసీల్దార్ గోపీనాథ్ రెడ్డి

సూళ్లూరుపేట ఎల్లో సింగం

మొంథా తుఫాను ప్రభావంతో తిరుపతి జిల్లాలో వర్షాలు కురుస్తుండగా, కాలంగి నది పరిసర ప్రాంతాల్లో అప్రమత్తత పెంచారు. సూళ్లూరుపేట ఎమ్మార్వో గోపినాథ్ రెడ్డి, స్థానిక ఎస్సై బ్రహ్మ నాయుడు సంయుక్తంగా నదీ పరిసరాలను పరిశీలించారు.కాలంగి నది నీటి మట్టం పెరగడంతో కొంతమంది స్థానికులు చేపలు పట్టేందుకు నదిలోకి వెళ్లడం గమనించిన అధికారులు, వారిని తక్షణమే బయటకు రప్పించారు. పర్యవేక్షణ సమయంలో ఎమ్మార్వో మాట్లాడుతూ, వాతావరణ శాఖ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు నదులు, చెరువులు, కాలువల వద్దకు వెళ్లరాదని సూచించారు.ఎస్సై బ్రహ్మ నాయుడు మాట్లాడుతూ, భద్రతా చర్యల భాగంగా పోలీసులు నిరంతర పహారా నిర్వహిస్తున్నారని, ప్రజలు తమ ప్రాణాలను ప్రమాదంలో పడేయకుండా జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.స్థానిక అధికారులు మెరుపు వానలు, గాలులు



కొనసాగుతున్నందున ప్రతిస్పందన బృందాలను సిద్ధంగా ఉంచారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో రెవెన్యూ పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు

# మడకశిర నియోజకవర్గంలో శ్రీ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ శ్రీ బాబు జగ్గీజీవన్ రామ్ విగ్రహావిష్కరణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్

మడకశిర : ఎల్లో సింగం రిపోర్టార్

మడకశిర నియోజకవర్గంలో సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు కావాలి గ్రీష్మ ,15 మంది ఎస్సీ శాసనసభ్యులు మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజు తో కలిసి శ్రీ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ శ్రీ బాబు జగ్గీజీవన్ రామ్ విగ్రహావిష్కరణలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. మనమంతా ఇక్కడ ఇలా ఉన్నాము అంటే దళిత జాతి ముద్దుబిడ్డ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పెట్టిన బిక్ష. దళిత జాతికి బి ఆర్ అంబేద్కర్ శ్రీ బాబు జగ్గీజీవన్ రామ్ సూర్యచంద్రులలాంటివారు,అంబేద్కర్ ఆశయాలే నా పార్టీ పునాది అంటూ ఆనాడు అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించి ప్రతి పేదవాడికి కూడు,గూడు, గుడ్డ అనే నినాదంతో ముందుకు వెళ్లారు. ఎస్సిలకు సబ్ ప్లాన్ నిధులు, విదేశీ విద్య,ఉచిత విద్యుత్తు ఇలా చంద్రబాబు నాయుడు మన దళిత జాతికి చేయని సంక్షేమ కార్యక్రమాలు లేవు. మన దళిత జాతి అంతా మేక వన్నెనా పులులను కూడా గమనించాలి నా ఎస్సీలు,నా ఎస్టీలు అంటూ ఎన్నికల ముందు మన చుట్టూ తిరిగి ఎన్నికల అనంతరం మనల్ని ఎలా వెన్నుపోటు పొడిచారో కళ్లారా చూసాము.మనకు కేటయించిన సబ్ ప్లాన్ నిధులను ఎలా దారి మళ్ళించారో మీ అందరికి తెలుసు అంబేద్కర్ విదేశీ విద్య పేరు స్థానంలో అతని నాన్న పేరు పెట్టి యావత్తు దళిత జాతిని ఎలా అవమానించారో మనం చూసాం.



అటువంటి వ్యక్తులు మళ్లీ అధికారంలోకి రాకుండా చూసుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉంది. ఎన్డీయే కూటమి చంద్రబాబునాయుడు నాయకత్వంలో పనిచేస్తున్నందుకు మేమందరం చాలా గర్వపడుతున్నాము. చంద్రబాబు నాయుడు దళిత పక్షపాతి మన జాతికి మద్దతుగా ఉండేది నారా చంద్రబాబు నాయుడు మాత్రమే ఎప్పుడు నారా చంద్రబాబునాయుడు పరిపాలనే ఉండేలా మనమందరం ఆయనకు తోడుగా ఉండాలని నాకు ఈ రోజు ఇంతటి అవకాశం ఇచ్చినందుకు పేరు పేరునా ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. పాల్వంచ-కిన్నెరసాని రోడ్డుపై నీటి గుంతలు.

# ఓడ్డూరి హరిబాబు జన్మదిన వేడుకలు.మాదిగ సంక్షేమ సంఘ నాయకులు

### రామవరం ప్రభుత్వ మాత శిశు ఆసుపత్రిలో ఓడ్డూరి హరిబాబు జన్మదినం సందర్బంగా పౌష్టికాహారం పంపిణీ.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు, రామవరం పరిరక్షణ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, మాదిగ సంక్షేమ సంఘం నాయకుడు ఒడ్డూరి హరిబాబు జన్మదినం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం రామవరంలోని ప్రభుత్వ మాత శిశు ఆసుపత్రి నందు గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు పౌష్టికారహాన్ని అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఓడ్డూరి హరిబాబు మాట్లాడుతూ సర్వమత మందిరం ఈ నవజాతి శిశువుల హాస్పటల్ ఇక్కడ జన్మనిచ్చినటువంటి మాతృమూర్తులందరూ కూడా ఆరోగ్యదాయకంగా ఉండాలని ఒక సరుద్దేశంతో ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది భవిష్యత్తులో కూడా ఇటువంటి అనేక కార్యక్రమాలు ఇక్కడ నిర్వహించదలచినాను ఇలాంటి కార్యక్రమాలే మునుముందు కూడా అందరూ జరుపుకుంటారని ఆశిస్తున్నారని, అదేవిధంగా నా యొక్క పుట్టినరోజుకి వచ్చి నన్ను ఆశీర్వదించినటువంటి ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వెంకన్న ,సింగరేణి మాజీ కార్మిక నాయకుడు మొహమ్మద్ గౌస్ , టిఆర్ఎస్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తోగరు రాజశేఖర్, రామవరం పరిరక్షణ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముస్తఫా, ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగెల భూపేష్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం రాజశేఖర్, యూత్ సర్కిల్ బ్లడ్ డోనర్స్ ఫౌండర్ మోతే కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# 38వ వార్డు లో ఎలక్ట్రికల్ వెహికల్ అందజేసిన మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ

తిరుపతి (ఎల్లో సింగం)

ఆంధ్ర ప్రదేశ్ గ్రీన్ బ్యూటిషన్ చైర్మన్, తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ నివాసం వద్ద సుగుణమ్మ అభ్యర్థన మేరకు తిరుపతి జిల్లా కలెక్టర్ సహకారంతో 38 వా వార్డ్ సింగాలగుంటకు చెందిన కు వెంకట రమణ 3 చక్రాల ఎలక్ట్రికల్ వెహికల్ అందజేయడం జరుగినది. ఈ కార్యక్రమానికి తిరుపతి నగరపాలక డిప్యూటీ మేయర్ అర్సీ మునికృష్ణ ,రాష్ట్ర నాయకులు దంపూరి భాస్కర్ యాదవ్ , మునిశేఖర్ రాయల్ , ఆముదాల తులసి, వార్డ్ నాయకులు రేవతి , సందీప్ , సంతోష్ , విశ్వనాథం ,నరేష్ ,లోక యాదవ్ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం నందు (గ్రీవెన్స్)ప్రజా సమస్యలపై వారు తీసుకువచ్చే అర్జీలను, వినతిపత్రాలను స్వీకరించి వారి అభ్యర్థనలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కారమయ్యేందుకు తగు సలహాలు,సూచనలు అందచేసిన ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఎరుబోతు రమణారావు గారు,శాలివాహన (కుమ్మరి)కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పేరేపి. ఈశ్వర్ గారు,ఆనంద్ గారు .

# ఇందిరమ్మ గృహ మంజూరు లోఎల్ టు నుండి ఎల్ వన్ కు మార్చాలని గ్రీవెన్స్ లో వినతి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : ప్రజా పాలన దరఖాస్తు ఎంక్వయిరీలో ఇందిరమ్మ గృహ మంజూరు లో స్థలం ఉండి కూడా స్థలము లేని (ఎల్ టు) జాబితాలో తమ పేర్లు నమోదు అయ్యాయని రామవరం చెందిన చల్ల రమ్య, బోదాసు జ్యోతి లు గ్రీవెన్స్ లో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆర్డీవో కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన ఆర్టీవోకు వివరిస్తూ ప్రభుత్వం ఇచ్చిన స్థలం ఉండి కూడా స్థలములేని జాబితాలో (ఎల్ టు) ప్రచురించారని అన్నారు. మున్సిపాలిటీ వ్యాప్తంగా సుమారు 30 పేర్లు ఎల్ వన్ లో నమోదు కావలసిన పేర్లను ఎల్ టు లో ప్రచురించడం జరిగిందని ఈ టెక్నికల్ సమస్యను పరిష్కరించి వారి పేర్లను ఎల్ వన్ జాబితాలోకి తీసుకురావాలని ఆర్డీవో వివరించారు. వినతి పత్రం అందించిన వారిలో ఉప్పతల శ్రీనివాస్, చల్ల రమ్య ,బోదాసు జ్యోతి బోదాసు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ-కిన్నెరసాని రోడ్డుపై నీటి గుంతలు.

### కిన్నెరసాని పర్యాటక ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాల్వంచ టౌన్ .నుండి కిన్నెరసాని దారిలోని కరకవాగు ప్రధాన రహదారి వర్షాల కారణంగా గోతులమయమై ప్రమాదకరంగా మారింది. రోడ్డుపై వర్షపు నీరు, సంవత్సరం కాలం నుండి లీకేజీ నీరు నిలిచి వాహనదారులు,పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ రహదారిపై ఆదమర్చి ప్రయాణిస్తే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కిన్నెరసాని వెళ్లే పర్యాటకులు ఈ మార్గం నుంచే ప్రయాణిస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, అధికారులు వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు, వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కార్తీక మాస పూజలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

## మొదటి రోడ్డు శివాలయంలో ఆకాశ దీపాన్ని వెలిగించిన ఎమ్మెల్యే

### ఆ పరమ శివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం ఎల్లో సింగం

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కార్తీక మాస పూజల్లో పాల్గొన్నారు. మొదటి రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండరామస్వామి ఆలయంలో కార్తీక మాస పూజలు ఘనంగా జరిగాయి. మొదటి సోమవారం సందర్భంగా ఆలయంలో పెద్ద ఎత్తున దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా ఆలయ నిర్వాహకులు, అర్చకులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకాశదీపాన్ని వెలిగించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ పరమశివునికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాస పూజల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఆ నీలకంఠుడి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణి చేసిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.

నంద్యాల ఎల్లో సింగం

నంద్యాల జిల్లాలోని బాధితులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫారసులతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి రూ. 4,26,627లక్షల చెక్కులను మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖరరెడ్డి బాధితులకు సోమవారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో పంపిణి చేశారు. నందికొట్కూరు పట్టణం మారుతీ నగర్ బి. రాజేష్ కు రూ. 20,227వేలు, కొత్తపల్లి మండలం శివపురం గ్రామానికి చెందిన బోయ జయంతికి రూ. 43,734 వేలు, మిద్దూరు గ్రామానికి చెందిన టి. వేధవతమ్మకు రూ. 81,000 వేలు, ఓర్వకల్లు మండలం శకునాల గ్రామానికి చెందిన రాజశేఖరరెడ్డి కి రూ. 1,00,597 లక్షలు, కొత్తపల్లి మండలం ముసలిమడుగు గ్రామానికి చెందిన బోయ అరుణ కు రూ. 1,17,00 లక్షలు, ప్రకాష్ నగర్ కు చెందిన జే. లక్ష్మణ్ కు రూ. 63,368 వేలు, మొత్తం రూ. 4,26,627 లక్షల చెక్కులు బాధితులకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులకు సీఎం



రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా నిలుస్తుందని, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫారసులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే పరిగణలోకి తీసుకొని బాధితులకు అండగా నిధులు విడుదల చేయడం సంతోషకరం అన్నారు. బాధితులు కూడా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు

## పోలీస్ విధివిధానాలు - ఉపయోగించే ఆయుధాలు పై అవగాహన.....





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు -2025 కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్ లలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా పోలీస్ స్టేషన్లలో పోలీసుల విధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మరియు సిబ్బంది మాట్లాడుతూ పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ గురించి, రిసెప్షన్, లాకప్ రూమ్ స్టేషన్ రైటర్, ఎఫ్ఐఆర్, రికార్డుల నిర్వహణ, వైర్లెస్ సెట్ , స్టేషను మ్యాప్,ఆయుధాల గురించి వివరించారు.సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాలు గురించి మైనర్ డ్రైవింగ్ చేయవద్దని మోటార్ వాహనాల చట్టాలు గురిండి విధించే జరిమానాలు వివిధ రకాల బందోబస్తుల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు యూనిఫాం లేని రక్షకభట్లుగా పని చేయాలని, చెడు వ్యసనాలకు ఎవరు బానిస కాకుండా ఉండాలని, మాదిక ద్రవ్యాలు వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు, సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రతలు గురించి వివరించారు. మీ పరిసరాల్లో జరిగే అసాంఘిక కార్యక్రమాల గురించి పోలీసులకు 1972,100,112 నెంబర్లకు, సైబర్ నేరాల పై సైబర్ పోర్టల్ లో, 1930 కి ఫోన్ చేసి సమాచారం అందజేయాలని అధికారులు విద్యార్థులను కోరారు.

# సేవలతోనే రోటరీ సంస్థకు గుర్తింపు తేవాలి

### రోటరీ డిస్ట్రిక్ట్ పబ్లిక్ ఇమేజ్ చైర్ డాక్టర్ సంజయ్

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

సామాజిక సేవల ద్వారా రోటరీ సంస్థకు సమాజంలోమంచి గుర్తింపు తీసుకొని రావాలని రోటరీ డిస్ట్రిక్ట్ 3020 పబ్లిక్ ఇమేజ్ జిల్లా చైర్మన్ డాక్టర్ సంజయ్ సభ్యులకు సూచించారు. సోమవారం ఆయన బొబ్బిలి రోటరీ క్లబ్ ను సందర్శిం చారు.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షు లు వారణాసి శ్రీహరి ను రోటరీ చేస్తున్న పబ్లిక్ ఇమేజ్ సేవా కార్యక్రమాలను అడిగి తెలుసుకొని అభినందించారు.అనంతరం ఎన్ అర్ ఐ హాస్పిటల్ కాన్ఫరెన్స్ మందిరం లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోటరీ సభ్యులు ప్రతివారికి రోటరీ సంస్థను పరిచయం చేయాలన్నారు. చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించాల న్నారు.సమాజానికి సేవ చేయాలనే సంక ల్పం ఉన్న వారిని రోటరీ లో సభ్యులుగా చేర్పించాలన్నారు. డిసెంబర్ నెల 7 వ తేదీన గోదావరిజిల్లా పాలకొల్లు లో రోటరీ డిస్ట్రిక్ట్ పబ్లిక్ ఇమేజ్ సెమినార్ ను నిర్వహిస్తున్నామని జిల్లాలో ఉన్న క్లబ్ అధ్యక్ష , కార్యదర్శులతో పాటు



సభ్యులు తప్పని సరిగా పాల్గొనాలని కోరారు.రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు మాట్లాడుతూ రోటరీ ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాలను వారికి వివరించారు అనంతరం డాక్టర్ సంజయ్ ను క్లబ్ సభ్యులు దుస్సాలువాతో సత్కరించారు.ఈ సమావేశంలో పూర్వ అద్యక్షులు సింద్రీ శ్రీనివాసన్, రామ్ ప్రసాద్, రామ కృష్ణ,శివ కాంత్ తదితరలు పాల్గొన్నారు.

## "" అభ్యుదయ కళాసమితి వారిచే రచయిత ఆళ్లకు వీడ్కోలు సత్కారం ""



ఆదివారం, సాయంత్రం, తెనాలి, గాంధీనగర్ లోని సిపిఐ ఆఫీస్ లో జరిగిన కీర్తిశేషులు సాలూరి రాజేశ్వరరావు వర్ధంతి సభలో ఆయన సంగీత దర్శకత్వంలో వెలువడిన సినీ గీతాలాపన కార్యక్రమంను, తెనాలికి చెందిన అభ్యుదయ కళా సమితి మరియు ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా స్టానిక గాయనీ గాయకులు, ఆయన స్వరపర్చిన సినీ సుమధుర గీతాలను ఆలపించి ఘన నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమం లో భాగంగాస్థానిక కవి, రచయిత, ఆర్టీసీ కండక్టర్, సాహితీ బంధువు ఆళ్ళ నాగేశ్వరరావు ( కమల శ్రీ),రేపటి నుంచి జరుపనున్న ఐర్లాండ్ విదేశీ పర్యటన జయప్రదం కావాలని ఆశిస్తూ, ఆశీర్వదిస్తూ, వీడ్కోలు పలుకుతూ ఘనంగా సత్కరించారు.ఈ సత్కార కార్యక్రమం లో అభ్యుదయ కళాసమితి అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ, %అఎ% వెంకట్, ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి కార్యదర్శి %ఎ%. బెన్హర్, తెనాలి పట్టణ కళాకారుల సంఘం ప్రధానకార్యదర్శి గరికపాటి సుబ్బారావు, విశ్వ సాహితీ కళాపీఠం గుంటూరు జిల్లా కమిటీ ఉప కార్యదర్శి విష్ణు మొలకల భీమేశ్వర ప్రసాద్,ఆర్గనైజింగ్ కార్యదర్శి కొప్పరాజు విజయ సారధి బాబు, కార్యవర్గ సభ్యులుడా. పాతూరి సుబ్రహ్మణ్య కవి, చందు సూర్య, విశ్రాంత ఉపాధ్యాయుడు
యం. వి. రఘునాథ రావు,
జర్నలిస్టు జె. మార్కండేయలు, చిరంజీవి
కన్నెగంటి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రం ప్రజలు బయటకు రావొద్దు

### దొరవారిసత్రం ఎస్సై అజయ్ కుమార్ హెచ్చరిక

తిరుపతి జిల్లా
సూళ్లూరుపేట డివిజన్
ఎల్లో సింగం రిపోర్టర్





దొరవారిసత్రం మండల పరిధిలో తుఫాన్ 'మొంథా' ప్రభావం కారణంగా భారీ గాలులు, వర్షాలు కొనసాగుతాయి అనే నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అజయ్ కుమార్ సూచించారు.
మండలంలో ఎక్కడికక్కడ చెట్లు, విద్యుత్ తీగలు దెబ్బతింటాయి అనే సమాచారం అందుతున్న నేపథ్యంలో పోలీసులు పర్యవేక్షణను మరింత బలపరిచారు. ఈ సందర్భంగా ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ప్రాణ భద్రత మాకెప్పుడూ మొదటి ప్రాధాన్యం. అవసరం లేకుండా ఎవరూ బయటకు రావొద్దు. అత్యవసరమైన పని ఉన్నా జాగ్రత్తగా ప్రయాణించాలి అని అన్నారు
తుఫాన్ సమయంలో విద్యుత్ తీగలు, చెట్లు కూలిపోయే ప్రమాదం ఉన్నందున వాటి సమీపానికి వెళ్లరాదు అని హెచ్చరించారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు పోలీసు సిబ్బంది సూచనలు అందజేస్తూ అవసరమైతే వెంటనే హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వర్షపు నీటిలో వాహనాలు నడపకూడదని, ప్రత్యేకించి మద్యం తాగి వాహనం నడిపేవారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.
తుఫాన్ ప్రభావం కొనసాగుతున్నంత కాలం మండలంలో ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలు జాగ్రత్తగా ఉంటేనే ప్రమాదాలను నివారించగలం అని ఎస్సై అజయ్ కుమార్ అన్నారు.
ముఖ్యంగా నీటి గుంటల దగ్గరికి కాలువల దగ్గరికి ప్రవాహాల దగ్గరికి ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో వెళ్లకూడదని హెచ్చరికలు చేశారు

# కూటమి ప్రభుత్వంలో సాగర్ 3వ జోన్ కు సాగునీటి విప్లవం

## నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ "ఆళ్ళ"

### బాపులపాడు మేజర్ నుంచి విడుదలవుతున్న సాగర్ వరద జలాలను పరిశీలించిన సాగునీటి సంఘాల ప్రతినిధులు, ఎన్.ఎస్.పి. అధికారులు



విజయవాడ ఎల్లో సింగం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 3వ జోన్ కు ఆగస్టులోనే సాగర్ వరద జలాలు రావటం సాగునీటి విప్లవమని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం సాగర్ వరద జలాలను పూర్తిస్థాయిలో విడుదల చేసిన నేపథ్యంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ పరిధిలోని బాపులపాడు మేజర్ చివరి ఆయికట్టుకు చేరుకున్న నేపథ్యంలో ఈరోజు ఉదయం బాపులపాడు మండలం సింగన్నగూడెం గ్రామంలో బాపులపాడు మేజర్ 14వ కిలోమీటర్ దిగువున కోమటికుంట చెరువు, తుమ్మలకుంట చెరువుకు విడుదలవుతున్న సాగర్ జలాలను నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మల్లవల్లి నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి రాంబాబు, నూజివీడు ఎన్.ఎస్.పి. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. సీతారావమ్మ, రంగన్నగూడెం ఉప సర్పంచ్ బెజవాడ వెంకటకృష్ణారావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ గన్నవరం శాసనసభ్యులు ప్రభుత్వ వి యార్లగడ్డ వెంకట్రావు విశేష కృషి వలన నియోజకవర్గంలోని చిట్ట చివరి ప్రాంతమైన బాపులపాడు మేజర్ కు సాగర్ వరద జలాలు పూర్తిస్థాయిలో వచ్చాయని ఈ నీటిని వృధా కాకుండా ఆయకట్టు దారులు సద్వినియోగం చేసుకొని చెరువులను నింపుకొని భూగర్భ జలాలను పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు. ఇప్పటివరకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ లో 250 పై చిలుకు చెరువులను సాగర్ వరద జలాలతో నింపడం జరిగిందని బాపులపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ పరిధిలో ఎగువన ఉన్న 15 చెరువులను సాగర్ వరద జలాలతో నింపడం జరిగిందని ఇంకా ఆయకట్టు లోని రేమల్లె, వేలేరు నీటి సంఘాల పరిధిలో చెరువులు నింపవలసి ఉందని కాలువ ఎగువ బాగాన ఉన్న సాగునీటి సంఘాల ప్రతినిధులు, రైతులు యూటీల దగ్గర నీటి వృధాని అరికట్టి వరద జలాలు చివర ప్రాంతానికి చేరుకోవటానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆయకట్టులో రాబోయే రెండు రోజుల్లో మోంతా తుఫాన్ తో అధిక వర్షాలు పడే అవకాశం రాబోయే రెండు రోజుల్లో మోంతా తుఫాన్ తో అధిక వర్షాలు పడే అవకాశం ఉన్నందున నీటి సంఘాల అధ్యక్షులు, ఆయకట్టుదారులు అప్రమత్తంగా ఉండి చెరువులకు, కాలువలకు గండ్లు పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రంగన్నగూడెం నీటి సంఘం ఉపాధ్యక్షులు బత్తుల సాంబశివరావు, నీటి సంఘాల ప్రతినిధులు అక్కినేని ధర్మరాజు, మరీదు వీరాంజనేయులు, అక్కినేని కృష్ణాజి, చలమాల శేషయ్య, తమ్మిశెట్టి రంగారావు, అక్కినేని సత్య ప్రసాద్, ఎన్.ఎస్.పి. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మెంతా తుఫాను పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి : యార్లగడ్డ




గన్నవరం :ఎల్లో సింగం

గన్నవరం : కోస్తా తీరాన్ని తాకనున్న అతి తీవ్ర తుఫాను మెంత నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కుమారుడి బారసాల కార్యక్రమానికి హాజరయ్యేందుకు న్యూఢిల్లీ వెళ్లిన ఆయన సోమవారం ఉదయం తుఫాను ముందస్తు ఏర్పాట్లపై అధికారులకు ఫోన్లో పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ తీవ్ర తుఫాను కారణంగా పెనుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలందరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, పుకార్లను నమ్మి ఆందోళన చెందవద్దన్నారు. ప్రభుత్వం అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకుందని అన్ని మండల కేంద్రాల్లో హెల్ప్ లైన్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఏదైనా విపత్తు ఎదురైతే వెంటనే స్పందించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. సోమవారం నుండి మూడు రోజులపాటు అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావద్దని, కూరగాయలు, పాలు, నిత్యావసర సరుకులు, అత్యవసర మందులు కొనుగోలు చేసుకోవాలని యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పునరావాస శిబిరాలకు తరలి వెళ్లాలని సూచించారు. వర్షాలు పడుతున్నప్పుడు పిడుగులు పడే ప్రమాదం ఉందని చెట్ల కిందకి వెళ్ళవద్దని సూచించారు. తుఫాన్ నష్ట నివారణకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని అధికారులు ఎప్పటికప్పుడు తుఫాన్ సమాచారాన్ని ఉన్నతాధికారులకు, తనకు తెలియజేయాలని యార్లగడ్డ కోరారు.

## జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరణ...





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నేలపాడులోని రాష్ట్ర హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆయనతో న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేయించారు. జస్టిస్ మానవేంద్ర రాయ్ స్వస్థలం ఉమ్మడి విజయనగరం జిల్లా పార్వతీపురం. న్యాయవిద్య అభ్యసించిన తదుపరి 2002 లో జిల్లా జడ్జి క్యాడర్లో నియమితులై వీరు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో న్యాయ సేవలు అందజేశారు. 2015 జూలై నుండి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ గా మరియు 2019 జూన్ నుండి ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా సేవలు అందజేయగా 2023 నవంబర్ లో గుజరాత్ హైకోర్టుకు బదిలీపై వెళ్లారు. గుజరాత్ హైకోర్టు నుంచి బదిలీపై సొంత రాష్ట్రానికి వచ్చిన ఆయన తిరిగి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, అడిషనల్ సొలిసిటర్ జనరల్ చల్లా ధనంజయ, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె. చిదంబరం, ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎన్. ద్వారకానాథ్ రెడ్డి అదనపు అడ్వకేట్ జనరల్ ఇ. సాంబశివ ప్రతాప్, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పొన్నారావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారధి, పలువురు ఇతర రిజిస్ట్రార్లు, సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు మరియు హైకోర్టు ఉద్యోగులు, ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ, ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాకతీయ విశ్వవిద్యాలయ పరిశోధనా స్కాలర్‌కు సోషల్ వర్క్‌లో పిహెచ్‌డి అవార్డు ప్రదానం



బ్యూరో చీఫ్ వరంగల్ అక్టోబర్ 26

సోషల్ వర్క్ విభాగానికి చెందిన రీసెర్చ్ స్కాలర్ శ్రీమతి బత్తినీ వాణి సోషల్ వర్క్‌లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్‌డి) డిగ్రీకి అర్హత సాధించినట్లు కాకతీయ విశ్వవిద్యాలయ పరీక్షల కంట్రోలర్ కార్యాలయం ప్రకటించింది. "తెలంగాణ రాష్ట్ర ఐటీడీఏలోని ఏటూరునాగారంలో కోయ తెగ మహిళలలో ఆరోగ్యాన్ని కోరుకునే ప్రవర్తన – ఒక అధ్యయనం" అనే ఆమె డాక్టరల్ థీసిస్ ఏటూరునాగారం ప్రాంతంలోని కోయ గిరిజన మహిళల ఆరోగ్య సంరక్షణ విధానాలు మరియు ప్రవర్తనా అంశాలను అన్వేషిస్తుంది. వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయంలోని సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విసి ప్రొఫెసర్ టి. రమేష్ (రిటైర్డ్) పర్యవేక్షణలో ఈ పరిశోధన జరిగింది. శ్రీమతి వాణి పిహెచ్‌డి అర్హతలను విజయవంతంగా పూర్తి చేసినట్లు పరీక్షల కంట్రోలర్ అధికారికంగా ప్రకటిస్తూ ప్రెస్ నోట్ విడుదల చేశారు. నోటిఫికేషన్ కాపీలను రిజిస్ట్రార్, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (%ఖ+జ%), యూనివర్సిటీ న్యూస్ మరియు ఇతర సంబంధిత అధికారులకు రికార్డు మరియు ప్రచురణ కోసం పంపారు. ఈ విజయం కాకతీయ విశ్వవిద్యాలయం విద్యా నైపుణ్యం మరియు సామాజిక పరిశోధనలకు, ముఖ్యంగా గిరిజన మరియు సమాజ సంక్షేమ రంగంలో నిరంతర సహకారాన్ని హైలైట్ చేస్తుంది.

## ప్రజలు అప్రమత్తంగా ఉండండి

### పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ



సీతంపేట అక్టోబర్ 27(ఎల్లోసింగం)

మొంథా తుఫానుహెచ్చరికల నేపథ్యంలో పాలకొండ నియోజకవర్గంప్రజలందరు అప్రమత్తంగాఉండాలని పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులునిమ్మక జయకృష్ణ కోరారు. ఈ మేరకు ప్రకటనవిడుదల చేశారు. తుఫానుహెచ్చరికల నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ఈ నెల 28,29తేదిల్లో ప్రభావం చూపేఅవకాశం ఉన్నట్లుతెలిపారు. వర్షాలతో పాటు,నాగావళి వంశధార నదులు నుండి వరద ఉధృతి ఎక్కువగా ఉండేఅవకాశం ఉందని తెలిపారు. ఈనేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగాఉండాలని అదేవిధంగా రైతులుఎవ్వరు కూడా ఆందోళన చెందవద్దనితెలిపారు. అధికారులు అందరుఅప్రమత్తంగా ఉండాలని, ముందస్తుచర్యలు చేపట్టాలని ఇప్పటికే ఆదేశాలుఇచ్చినట్టు తెలిపారు. విద్యుత్,త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందిరాకూడదని స్పష్టం చేశారు. జిల్లాలోపరిస్థితులపై అధికారులతోఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. సహాయక చర్యల కోసం బృందాలుకూడా సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో పార్వతీపురం మన్యం జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 08963 – 796085ను సంప్రదించాలని కోరారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in